రక్తదానంతో..ప్రాణదాతలు

విశాలాంధ్ర-పలాస: రక్తదానం చేయడంతో మరొకరికి ప్రాణదాతలు అవుతామని ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు సాయి అన్నారు. ఆదివారం ఇచ్చాపురం మండలం ఎం.తోటూరు గ్రామానికి చెందిన పాతిర్ల గిరి బాబు రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒక మంచి పని చేయాలనే ఆలోచనతో రక్తదానం చేసి నలుగురికి ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ తనది అరుదైన ఎ.నెగిటివ్ బ్లడ్ గ్రూప్ అని ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం గిరి బాబుకు అలవాటుగా మారిపోయిందన్నారు. ఇప్పటికి సుమారు 14 సార్లు రక్తదానం చేశారని, అలానే జి ఎస్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ప్రాణాదాత బ్లడ్ బ్యాంకు యాజమాన్యంతో పాటు పలు సేవా సంఘాలు గిరిబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

వంశధార సాధనకై సహకారం అందించండి

విశాలాంధ్ర-మందస: వంశధార జలాల సాధనకై రైతులు సహకారం అందించాలని కమిటీ నాయకులు మార్పు మన్మధరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలం నరసింగపురం, పిడి మందస పంచాయతీల గ్రామాల్లో వంశధార సాగునీరు రైతాంగ సాధన కమిటీ ప్రతినిధులు పర్యటించి గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశధార సాగునీరు సాధన కోసం జరుగుతున్న పోరాట కార్యక్రమానికి రైతాంగం నిర్మాణ కమిటీకి సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. వంశధార సాగునీరు కోసం ఆయా గ్రామాల రైతులు కావాలంటూ తీర్మానాలు చేశారు. కమిటీ ప్రతినిధులకు ఆయా గ్రామాల రైతులు పోస్ట్ కార్డులు అందించారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు ప్రతినిధులు మార్పు మన్మధరావు ధర్మార్పు వెంకటరావు నల్ల హడ్డి దుంపల వైకుంఠరావు మజ్జి బాబురావు ఉగ్రిపల్లి సోమనాదం దేవాడ నారాయణ కొవ్వూరు దాశరధి తదితరులు పాల్గొన్నారు.

రూ.40 వేలు పలికిన వినాయకుడి లడ్డు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని రావివలస కొత్త కాలనీలో జరుగుతున్న వినాయక ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి గ్రామంలో గణేశుని లడ్డు వేలం పాట నిర్వహించారు. కొంత సమయం లడ్డు వేలంపాట గ్రామస్తులు మధ్య హెరాహోరీగా సాగింది. ఆఖరికి ఆ విఘ్నేశ్వరుడు లడ్డు గ్రామానికి చెందిన వావిలిపల్లి గౌరీశ్వరి స్వామివారి ల డ్డును రూ.40,100కు సొంతం చేసుకున్న ట్లు పవర్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. అయితే ఈ లడ్డు వేలం పాటలో పాడిన వ్యక్తి వచ్చే సంవత్సరం విగ్నేశ్వర ఉత్సవ ఏర్పాట్లు సమయానికి ఆ డబ్బులను కమిటీ సభ్యులకు చెల్లిస్తారని స్థానిక కమిటీ సభ్యులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పవర్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాతినవానిపేటలో మహా అన్నదానం

విశాలాంధ్ర-ఆమదాలవలస: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పాతిన వానిపేట లో అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం వినాయక నిర్వాహ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. స్థానిక మాజీ కౌన్సిలర్ డీలర్ యువత ఆధ్వర్యంలో సుమారు 1500 మందికి అన్నసంతర్పణ చేశారు. పశ్చిమబెంగాలికి చెందిన కొంత మంది యువకులు ఎలక్ట్రికల్ పరిమితం ఈ ప్రాంతంలో ఉన్నారు ఆ యువకులు పాతిన వాని పేటలో జరిగే అన్నదాన కార్యక్రమంలో గూనచారు తయారు చేశారు. దీన్ని భక్తులు ఆప్యాయంగా ఆరగించారు. ఈ కార్యక్రమంలో యువత వివిధ వర్గాల రాజకీయ నాయకులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

స్మార్ట్ కొత్త రేషన్ కార్డులు పంపిణీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: ఆదివారం పాతపట్నం మేజర్ పంచాయతీ సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని నూత న స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కొత్త పథకాలను తీసుకొచ్చి అమలు చేస్తున్నామని "దీపం" పథకం, "తల్లికి వందనం", "స్త్రీ శక్తి", "అన్నదాత సుఖీభవ" వంటి పథకాల ద్వారా మహిళలు, రైతులు,పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందనిఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల కు చేరుతాయని పేర్కొన్నారు."ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అభివృద్ధి – సంక్షేమమే కూటమి ప్రభుత్వధ్యేయమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభు త్వం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు పార్టీ అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకు లు,ఇతర ప్రజాప్రతినిధులు,తహశీల్దార్, ఎంపీడీవో టీడీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషాలు

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం అలుదు పంగ వీధిలో ఆదివారం సాయంత్రం జరిగిన వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో అదే వీధికి చెందిన గ్రీన్ లిటిల్ వేసిన పార్వతీ పరమేశ్వరుల కుటుంబ వేషాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆ చిన్నారులు చూడ ముచ్చటగా ఉన్నారని పలువురు అభినందించారు. భావితరాలకి మన సాంస్కృతిక సాంప్రదాయ కార్యక్రమాల్ని చిన్నారులు చేత వేయించిన పెద్దలకు గ్రామస్తులు అభినందించారు.

తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదు

మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో వైసిపి పార్టీ ఆవిర్భావం 2011వ సంవత్సరం నుంచి తాను వైసిపి పార్టీ జెండా పట్టుకుని ఊరురా తిరిగానని 2019 సంవత్సరంలో తనకన్నా వెనుక వచ్చిన..పార్టీలోనే తన వ్యతిరేకుల బెదిరింపులకు..తాటాకు చప్పులకు..బెదిరేది లేదని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. ఆదివారం విశాలాంధ్రలో ప్రచురితమైన చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం కథనంపై ఆయన స్పందిస్తూ తన చైర్మన్ పదవీ కాలంలో ఎటువంటి ప్రలోభాలకు పాల్పడకుండా ప్రజల కోసం పనిచేశానని ప్రజల హృదయాల్లో నిలిచే విధంగా జవాబుదారి తనంగా పాలన సాగించానని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని వర్గాల పెద్దలు, ప్రజలు సహకారం తీసుకుని అభివృద్ధి చేశానని అన్నారు. వైసీపీ పార్టీలోనే తన వ్యతిరేకులు తనపై ఎన్నో కుట్రలు చేసి అభివృద్ధిని అడ్డుకున్నప్పటికీ మున్సిపాలిటీని ప్రగతి పథంలో నడిపించానని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో తనకు మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారాలు లేకుండా చేశారని అన్నారు. పలాస అసెంబ్లీ నియోజక వర్గంలో వైసీపీ పార్టీ ఆవిర్భావ నుంచి పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులకు కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని దీనికి కారణం ఇక్కడే పార్టీ నాయకత్వమే కారణం అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో వైసీపీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని అందువల్ల పార్టీలో సీనియర్ కార్యకర్తలు నాయకులు ప్రస్తుతం లేకుండా పోయారని అన్నారు. భజనపరులకు ప్రజల్లో గుర్తింపు లేని కార్యకర్తలకు విలువ ఇచ్చి ఎక్కడ పార్టీని భ్రష్టు పట్టించారని అన్నారు.తన పదవిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు వైసీపీ పార్టీలో తనకు వ్యతిరేకులైన వారు కుట్ర పన్నుతున్నారని ఇటువంటి తాటాకు చప్పుళ్ళకు బెదిరేది లేదని అన్నారు. ఇది అలా ఉండగా ఒకవేళ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే తనకు పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తుందని ధీమాలో చైర్మన్ బల్ల గిరిబాబు ఉన్నట్లు తెలుస్తోంది.

నేడు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆముదాలవలస పట్టణంలో పాలపోలమ్మ తల్లి ఆవరణలో ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగాలతో కూడిన వినాయకుని కళ్యాణమండపం వద్ద సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి నిష్ణాతులైన వేద పండితులతో రుద్రాభిషేకం నిర్వహించబడునని నిర్వాహ కమిటీ సభ్యులు బుడుమూ రు శ్రీనివాస రావు, కూన నాగు, అప్పలనాయుడు, చిన్నారావు, జీవన్ లు తెలిపారు. మండపంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా సంస్థల సహకారంతో స్థానిక కమిటీ నేతృత్వంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం సోమవారం మధ్యా హ్నం 3 గంటల 30 నిమిషాల నుండి రాత్రి పది గంట ల వరకు నిర్వహించబడును. రుద్రాభిషేకంలో పాల్గొని భక్తులు సమయానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

రౌడీ షీటర్లుకు కౌన్సిలింగ్.. సత్ప్రవర్తనతో నడుచుకోవాలి

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి, నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని జిల్లాలో గల రౌడీ షీటర్లుకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసు వారు సూచనలు, ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఆదివారం పలు పోలీసు స్టేషను పరిధిలో రౌడీ షీటర్లు లకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో శ్రీకాకుళం జిల్లా పట్టణ కేంద్రంగా ఓటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై హరికృష్ణ తో పాటు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ పరిధి, లో ఉన్న రౌడీ షీటర్లు, చెడు నడతగలవారిని పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి నేరాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ఘర్షణలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు , ఎటువంటి కారణాలు లేకుం డా ఘర్షణలు సృష్టించిన ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

ప్రాచీన 'తెలుగు' భాషను కాపాడుకోవాలి : ఎమ్మెల్యే, బగ్గు

విశాలాంధ్ర-నరసన్నపేట: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రాచీన తెలుగు భాషను కాపాడుకోవాలని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నరసన్నపేట రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే, రమణమూర్తి హజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల మాతృ భాష అయిన తెలుగు ప్రపంచ నలుమూలల నుండి ఎంతోమంది మహానుభావుల చేత కీర్తించబడిందన్నారు. అనంతరం రచయితల వేదిక ప్రధాన కార్యదర్శి, భమిడిపాటి గౌరీశంకర్ రచించిన వివిధ వ్యాస సంపుటిని ఎమ్మెల్యే, రమణమూర్తి ఆవిష్కరించి, అలాగే ప్రముఖ వైద్య నిపుణులు. డా.గొలివి మోహన్, అసిస్టెంట్ కమీషనర్, జీఎస్టి, రాణిమోహన్ దంపతులను, విశ్రాంత ఫారెస్ట్ రేంజ్ అధికారి, మానాపురం వేంకట సత్యసోమశేఖర్‌రావు, ప్రభుత్వ ఉపాధ్యాయిని, గీతామణి దంపతులను దుశ్శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్, యు.కేశ్వరరావు, విశ్రాంత ఉపన్యాసకులు, నిష్ఠల నరసింహమూర్తి, రచయితల వేదిక అధ్యక్షులు, సదాశివుని కృష్ణ, ఉపాధ్యక్షులు, జోస్యుల హరిప్రసాద్, కోశాధికారి, మావుదూరు రామజోగేశ్వరశర్మ, ఉప కార్యదర్శి, యస్.ఉమావతి, ప్రతినిధులు, డి.రూపవతి, కె.త్రినాధరావు, హరికుమార్ దత్తు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర , శ్రీకాకుళం, ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్‌లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకో వడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జి వో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకో వచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సం బంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే డబల్ వన్ డబల్ జీరో (1100) కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మండపాలకు మున్సిపల్ విద్యుత్తు వాడకుండా నిరోధించండి : మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో అన్ని సచివాలయంల పరిధిలోను ఏర్పాటు చేసిన చవితి మండపాలకు మున్సిపల్ విద్యుత్తును వాడకుండా నిరోధించవలసిందిగా కమిషనర్ నడిపేన రామారావు మున్సిపల్ సిబ్బందిని ఆదేశం చారు.ఆదివారం కమిషనర్ ఛాంబర్ లో విద్యుత్తు విభాగానికి సంబంధించిన అధికారులు, సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చవితి మండపాలకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నదని, పురపాలక సంఘ వీధి దీపాల లైన్ల నుండి కాకుండా మెయిన్ లైన్ ల ద్వారా విద్యుత్ శాఖకు సంబంధించిన లైన్ల ద్వారా మండపాలకు వి ద్యుత్తును వాడే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ విభాగానికి సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గేదల చైతన్య

విశాలాంధ్ర. కొత్తూరు. పాతపట్నం నియోజికవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి గేదాల చైతన్యను ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది పార్ట్ ఆవిర్భావం నుండి చైతన్య ఆపార్టీలో ఉన్నారు.2019 ఎన్నికల్లో పాతపట్నం జనసేన అభ్యర్థిగా పోటీ చేసే ఓటమి చెందిన పార్టీని నమ్ముకొని ఉన్న చైతన్యను ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల స్థానిక ఆపార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు

వినాయక మండపం నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - సోంపేట: సోం పేట పట్ట ణంలోని నేతాజీ నగంలో వినాయక మండపం నిర్మాణానికి సోంపేటకు చెందిన శ్రీ శయన సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెల్ల నారాయణరావు తనవంతుగా 25వేల రూపాయల విరాళాన్ని ఆదివారం అందజేశారు. వినాయక ఉత్సావాల్లో భాగంగా నేతాజీ నగర్‌లో మూడు వీధుల కూడలిలో గణేష్ మండపం నిర్మించేందుకు స్థానికులు ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంగా నారాయణరావు విరాళం అందించడం పట్ల ఆ ప్రాం త వాసులు ఆనందం వ్యక్తం చేశారు. నారాయణరావును దుశ్శా లువ కప్పి ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించింది. నారా యణ రావు సేవలను కొనియాడారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి..!

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణంలో చంద్ర య్య పేట వీధిలో మహిళ మృతి చెందడం అనుమానస్పదంగా మారింది. చంద్రయ్య పేట లోని సీపాన సింహాచలం (చీటీల శివ్వాలు) భార్య రమణమ్మ(42) అనుమానస్పద స్థితిలో శనివారం మృతి చెందా రు. సింహాచలం ఉపా ధ్యా య వృత్తిలో ఉండటంతో ఉదయం పాఠశాలకు వెళ్లి తిరిగి వచ్చేసరికి ఆమె మిగతా జీవిగా పడి ఉంది. ఇరుగుపొరుగుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకొని వివరాలు ఆరా తీశారు. సింహాచలం రమణ మ్మలకు కుమార్తె పల్లవి ఇటీవలే వివాహం జరిగి హైద రాబాదులో ఉంటుంది. కుమారుడు మనీ ఇతర జిల్లా ల్లో చదువుకుం టున్నాడు. పోలీసులు ఆధ్వర్యంలో క్లూస్ టీం వివరాలు సేకరించారు. శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సరోజన ఆసుపత్రికి తరలించారు. ఆదివారం మృత్యానికి దహన సంస్కారం జరిగింది. ఇదిలా ఉండగా టీచర్ పాఠశాలకు వెళ్లిన తర్వాత ఆమె ఒంటరిగానే ఇంట్లో ఉంటుంది . ఒంటరిగా ఉండడం తెలుసుకు న్న ఎవరైనా చోరీకి పాల్పడి ఆ సందర్భంలో ఎదురు తిరిగితే హత మార్చి ఉంటారని స్థానికులు గుసగుస లాడుతు న్నారు. ఇంకేమైనా ఆర్థిక లావాదేవీలతో వాదనలు జరిగి ఉండవచ్చని ఆ ఉద్రేకంలో మృతి చెందవచ్చును అనే వాదన వినిపిస్తుంది. ఇంటి గేటు వద్ద మృత దేహాన్ని అప్పటికే స్థానికుల సహాయంతో ఉంచారని తెలు స్తోంది. ఏది ఏమైనా ఆమె మృతికి సంబంధించి పోలీసులు పలు కోణాల్లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వ హిస్తున్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ, ఆర్డీఎస్ఎస్ పనులు నిమిత్తం మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయింత్రం 3 గంటల వరకు మాణిక్యపురం, బల్లిపుట్టుగ, వరక, కుసుంపురం పంచాయతీలోని గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగునని పలాస విద్యుత్తుశాఖ ఈఈ జి. యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గృహ, వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిర్లక్ష్యం వీడండి..! నిబంధనలు పాటించండి

- నిర్లక్ష్యమే ప్రాణాలకు ముప్పు
- రహదారి భద్రత నియమాలుపాటించాలి
- రోడ్డు ప్రమాదాలపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-టెక్కలి: ఈ మధ్యకాలంలో వాహనదారులు అవగాహన లేనివారు వాహనాలు నడిపే సమయాలలో నిర్లక్ష్యం వహించడంతో కనురెప్పపాటు లోనే అనేకమంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతూ తన కుటుంబాలను రోడ్డును పడేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రభుత్వాలు, రవాణా శాఖ యంత్రాంగం, పోలీస్ యంత్రాంగాలు ప్రజలకు ఎన్నో విధాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ రహదారి ప్రమాదాలు జరగడం గమనార్హం, పెద్ద సంఖ్యలో రోడ్డు ప్రమాదాలన మరణించడం ఆశ్చర్యం. మరెన్నో నిబంధనలు, అవగాహన కార్యక్రమాలు వానదారులకు పెంచే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవలా, ఏమో మరి...

వాహనదారుల ఉండాల్సిన పత్రాలు:
రోడ్డు ద్వారా ప్రయాణించాలంటే వాహనదారులకు తప్పనిసరిగా ఈ పత్రాలు అవసరమని రవాణా శాఖ అధికారులు అంటున్నారు. వాహనం నడపడానికి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మరియు థర్డ్ పార్టీ మోటార్ వాహన బీమా పాలసీని తప్పనిసరిగా కలిగి ఉండాలని, ఈ పత్రాలను ఎల్లప్పుడూ ఒరిజినల్ గా మీ వద్ద ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:
వాహనాలు నడిపేటప్పుడు మనల్ని మనం ఏకాగ్రతతో ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నిర్లక్ష్యం వహించకుండా వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించకూడదని, అతివేగాన్ని నివారించాలని, టైర్లో గాలి వత్తిడిని క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని, బ్రేకులు లైట్లు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో చూసుకోవాలని, ప్రయాణం చేసే ముందు వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేసుకోవాలని, పిల్లలు, వృద్ధులు ప్రయాణించేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, నిద్ర మత్తుగా ఉన్నప్పుడు దృష్టి మళ్లించే పనులు చేస్తున్నప్పుడు వాహనం నడప రాదని, సదరు ప్రయాణం చేసేవారు నిరంతరం వాహనాలు నడపకుండా మధ్యలో కొంత సేపు విశ్రాంతి తీసుకోవాలని, వర్షం పడే సమయాలలో వాహనాలు నడిపేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని ఎందుకంటే అలాంటి సందర్భాలే రహదారుల జారేడుగా మారుతూ ప్రమాదాలకు దారితీస్తాయని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి జాగ్రత్తలు పాటిస్తే కొన్ని ప్రమాదాల నుండి బయట పడవచ్చని రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా తగ్గుతుందని అంటున్నారు.

జరిమానా కోసం కాదు... ప్రాణాల కోసం హెల్మెట్..
ఇంటి నుంచి ఎవరైనా ద్విచక్ర వాహనాలపై వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేవరకు కుటుంబీకులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకోవాల్సి వస్తుంది. పాడైన రహదారులు, ట్రాఫిక్, అడ్డదిడ్డంగా తిరిగే వాహనాల కారణంగా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ఉపయోగించడం లేదు. హెల్మెట్ ఉన్న బండికి వెనుక వైపు పెట్టుకోవడం లేదా వెనుక కూర్చున్న వారి చేతిలో కనిపిస్తున్నాయి. పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారని గ్రహించి హెల్మెట్ ను ధరిస్తున్నారు. హెల్మెట్ ఉపయోగిస్తే ప్రమాదాల బారిన పడినప్పుడు ప్రాణాలను కాపాడుకోవచ్చు అని వాహనదారులు గుర్తించడం లేదు. అధిక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారుల తలకు గాయాలై మృతి చెందుతున్నారు. అతి వేగంగా వాహనాలు నడపడం, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

ప్రమాదాలు నివారణకు ప్రత్యేక దృష్టి

ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నాం. వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్‌ను ధరించాలి. వాహనాలపై వెళుతున్న ప్పుడు భారంగా కాకుండా బాధ్యతగా భావించి నిబంధనలో పాటించాలి. మీ కోసం మీ కుటుంబం కోసం ఆలోచించండి. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రత జాగ్రత్తలు పాటిం చాల్సిందే. నిబంధన లు పాటించకపోతే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తాం

మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, డి. సంజీవరావు, టెక్కలి

మరమ్మత్తులకు నోచుకోని సునాముది సాగునీటి కాలువ

విశాలాంధ్ర-మందస: మండలంలో దశాబ్దాలు తరబడి సాగునీటి కాలువలకు మరమ్మత్తులు లేక పోవడంతో రైతాంగం వ్యవసాయ పొలాలకు సాగు నీరు అందక ప్రతి ఏడాది సముద్రంలోకి నీరు వృథాగా కలిసి పోతుంది. రైతాంగం కాలువలు మరమ్మత్తులు చేపట్టాలని ఏళ్ల తరబడి కోరుతున్న పాలకులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మందస మండలంలో 30 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న వేలాది ఎకరాలకు సాగునీరు అందించే సునా ముది ప్రధాన కాలువలు 12 ఉన్నాయి. ఈ కాలువలకు ఆనుకొని మరో సుమారు 40 వరకు పిల్ల కాలువలు ఉన్నాయి. ఈ కాలువలకు పూర్తిగా మరమ్మతులు జరగడం లేదు. ప్రధాన కాలువలు పిల్ల కాలువల లోను ఇసుక మేటలు ఏర్పడ్డాయి. ప్రధాన కాలువల వరుపులు శిధిలావస్థలో ఉన్నాయి. కాలువల పరిసరాల్లో వందలాది ఎకరాలు ఆక్రమణలు జరిగాయి. కాలువలు అభివృద్ధి లేక ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. మహేంద్రగిరి పర్వత శ్రేణుల నుంచి వర్షాకాలంలో ఈ కాలువలకు పుష్కలంగా నీరు చేరుతుంది. కాలువలకు ఎక్కడికక్కడ గండ్లు పడటంతో వర్షాకాలంలో పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. దీనివల్ల రైతాంగం పంటలకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఆయకట్టు రైతులు ప్రతి ఏడాది నీటి తీరువా ప్రభుత్వానికి చెల్లిస్తున్నా.. కానీ నీటి వనరులను నీటి పారుదల శాఖ అభివృద్ధి కోసం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకుని కాలువలు అభివృద్ధికో సంచర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతున్నారు.

పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-మందస: మండలం లోహరిబంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయురాలు యవ్వారి అరుణశ్రీ చేసిన సేవలు మరువలేవని ఎంపీపీ డొక్కర దానయ్య అన్నారు. ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన అరుణ శ్రీ, పైల కృష్ణ ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోహరిబంధ ఉన్నత పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించారని ఆమె సేవలు మరువలేనివని కొనియాడారు. ఆమె భవిష్యత్ జీవితాన్ని ఉల్లాసంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నారాయణ దొర విద్య సంస్థల అధిపతి హనుమంతు వెంకట్రావు,మాజీ జెడ్పిటిసి సభ్యులు అందాల శేషగిరి,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు సొర్ర ఢిల్లీ రావు,సర్పంచ్ రాపాక శేషగిరి,మందస మండలం ఎంఈఓ లక్ష్మణరావు,పలాస మండలం ఎంఈఓ శ్రీనివాసరావులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మారుతికి నీడకరువా..!

దీన స్థితిలో కేసరి నందనుడు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: కొన్నేళ్లుగా సరుబుజ్జిలి సెంటర్‌లో ఒక్కటి అంటే ఒక్క ప్రమాదం జరగలేదు అంటే అది కేవలం సెంటర్ లో ఉన్న హనుమాన్ దేవాలయం మహిమ అని 21 పంచాయతీ ప్రజల నమ్మకం. అంతే కాదు సెంటర్‌లో ఉన్న ఆటో యూనియన్‌లు మారుతిని తలుచుకొనే వారి దినచర్య ప్రారంభిస్తారు. ఇంత మహత్యం ఉన్న దేవా లయం, ఇంతమంది హిందువుల నమ్మకం ఒకరిద్దరి స్వార్థం కోసం వలస పోయే పరి స్థితి...! వాస్తవానికి హనుమాన్ దేవాలయం నుండి 15 అడుగుల మేర వెనుక ఆర్ అండ్ బి జాగా ఉన్నా, కూడలిలో నలుగుదిక్కుల్లో ఏదో దిక్కున తోసేద్దాం అని చివరికి చర్చ వద్దకు తీసుకు పోతున్నారు. హనుమాన్ దేవాలయం తరిలించటం హిందూ సంప్రదా యాలను అవమానపరచటమేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చర్చ వద్ద నిర్మాణం సాగిస్తే మత విద్వేషాలు రెచ్చగొట్టే అవకాశం ఉంటుందని స్థానికులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇంత వరకు సరుబుజ్జిలి గ్రామంలో మత స్వార్థాలకు తావలేకుండా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉన్నామని, మాలో విద్వేషాలు రెచ్చగొట్టవద్దని పలువురు వ్యాఖ్యానించారు. అదే స్థానంలో కాస్త వెనుకకు నిర్మిస్తే అందరికి మేలు జరుగుతుందని మండలి ప్రజానీకం కోరు తున్నారు.

ప్రజా భాగస్వామ్యంతో సత్య సాయి నూతన మందిరం నిర్మాణం

శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాత్రుని లక్ష్మణరావు

విశాలాంధ్ర-హిరమండలం: మండలకేంద్రమైన హిర మండలం మేజర్ పంచాయతీ దేవరశెట్టి వీధిలో నూతనముగా నిర్మిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మందిరాన్ని ఆదివారం శ్రీ సత్య సాయి సేవ సంస్థల రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందిర నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అక్టోబర్ నెలలో మందిరాన్ని ప్రారంభించడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, మందిర నిర్మాణం లో ప్రతి ఒక్కరూ తమ వంతు భాగస్వామ్యం కావాలని, బాబా వారి శత జయంతి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర పండగగా రాష్ట్ర ప్రభుత్వము నిర్వహిస్తు న్నదని, వంద రోజులు దీక్ష కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ పుట్ట పర్తిలో బాబా వారి మహాసమాధిని దర్శించు కోవాలని ఆయన అన్నారు. మందిర నిర్మాణం పూర్తి అయిన వెంటనే నిత్య నారాయణ సేవ, ఫిజియో థెరపీ సెంటర్ , యువతకు ప్రత్యేక శిక్ష ణ కార్యక్రమాలను నిర్వహించనున్నామని ఆయ న అన్నారు. నూతన మందిర నిర్మాణము కొరకు శ్రీకాకుళం పట్టణానికిచెందిన విశ్రాంతి ఉపాధ్యాయిని ఏ బాలమణి 50 వేల రూపాయలు చెక్కును రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లక్ష్మణరావుకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు సూర రామచంద్ర రావు, హిరమండలం శ్రీ సత్యసాయి సేవా సంఘం అధ్యక్షులు ఎ అబ్బాయి, అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్, సాంకేతిక సలహాదారులు ఎస్ సాయిబాబా, సెక్రెటరీ ఆంధవరం బుచ్చబ్బాయి, జోనల్ కన్వీనర్ చంటి మాస్టారు, మందిర కన్వీనర్ ఊన్న వెంకటరమణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హెల్మెట్‌పై, వాహన పత్రాలపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలో గల 80అడుగుల రోడ్డులో ప్రమాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. వాహనం నడపడానికి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, ద్విచక్రవాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌తోపాటు మోటార్ వాహన బీమా పాలసీని తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పని సరిగా ఉపయోగించాలన్నారు. హెల్మెట్ ఉన్నప్పటికీ బండికి వెనుక వైపు పెట్టుకోవడం లేదా వెనుక కూర్చున్న వారి చేతిలో ఉంచకుండా తలకుపెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్ ఉపయోగిస్తే ప్రమాదాల బారిన పడినప్పుడు ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. అతి వేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ ను ధరించాలని, నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

నాగేశ్వర శర్మకు జ్యోతిష్య రత్న అవార్డు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఎచ్చెర్ల మండ లం అల్లినగరం గ్రామానికి చెందిన ప్రముఖ వాస్తు జ్యోతి ష్య పండితులు, ఆధ్యాత్మికవేత్త, పు రో హితులు పట్నాల నాగేశ్వర శర్మకు ప్రతిభ జ్యోతిష్య రత్న అవార్డు లభించింది. విశాఖపట్నం లో ప్రతిభ క్రీడా సాంస్కృతిక సంస్థ 25వ వార్షికోత్సవ కళా సంబరాల సం దర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు నాగేశ్వర శర్మకు ఆదివారం ద్వార కానగర్లోని పౌరగ్రంథాలయంలో జ్ఞాపికను అందించి సన్మానిం చింది. ఈ సందర్భంగా నాగేశ్వర శర్మ మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాధ్యతను, జ్యోతిషం పౌరోహిత వృత్తి పట్ల మరిం త అంకిత భావాన్ని పెంచిందన్నారు. సైన్స్ ఎంత అభివృద్ధి చెందిన జ్యోతిష్యం నమ్మ తీరాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

డెప్యూటీ ఎంపీడీవోగా శ్రీనివాసరావు నియామకం

విశాలాంధ్ర సంతబొమ్మాలి. సంతబొమ్మాలి మండలం డెప్యూటీ ఎంపీడీవోగా దుంపల శ్రీనివా సరా వు నియామకమయ్యారు. ఈ మేర కు జిల్లా కలెక్టర్ నుంచి ఆదివారం ఉత్తర్వులు అందాయని ఆయన తెలిపారు. ఇప్పటివరకు డెప్యూటీ ఎంపీడీవోగా పనిచేసిన సత్యనారా యణ బదిలీపై గార మండలం డిప్యూటీ ఎంపీడీవోగా వెళ్లారు. ప్రస్తుతం శ్రీనివాసరావు సంతబొమ్మాలి, తుంగం పంచాయతీలకు గ్రేడ్3 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన నియామకం పట్ల పలువురు పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

ఉత్కంఠంగా సాగిన నియోజకవర్గ కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం కవిటి కొత్తూరు గ్రామంలో శ్రీసిద్ధి వినాయక మహోత్సవం సందర్భంగా నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 28,29 తేదీలలో నిర్వహించారు. ఈ పోటీలు ఉత్కంఠంగా సాగాయి. ఈ పోటీల్లో ఫైనల్ చేరుకున్న జట్లు పెద్ద కర్రివానిపాలెం మరియు కేశపురం జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ పోటీల్లో పెద్ద కర్రీవనిపాలెం జట్టు విజేతగా నిలిచింది. ప్రథమ బహుమతి గెలుచుకున్న జట్టు కు రూ. 8 వేలు, షీల్డ్, ద్వితీయ బహుమతి గెలుపొందిన జట్టుకు రూ. 5 వేలు తోపాటు షీల్డ్ లను క్రీడాకా రులకు అందించారు. ఈ పోటీలకు న్యాయం నిర్ణీతలుగా మండల ఆనంద్, లోకనాథం వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు శివాజీ,ఉపాధ్యక్షులు వరప్రసాద్, ప్రశాంత్, వంశి, జగదీష్, నాగేష్, సుధాకర్, దేవ రాజు, శంకర్, ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

డా.తెప్పలకు తెలుగు తేజం పురస్కారం

విశాలాంధ్ర -వలాన: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా నరసారావుపేట భువన చంద్ర టౌన్ హాల్ లో 36 ప్రపంచ రికార్డులు కైవశం ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక 154 వ కార్యక్రమం లో భాగంగా ఆదివారం పలాసకు చెందిన సీనియర్ రచయిత ,కళాకారుడు ,జనజాగృతి వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి కి ' తెలుగు తేజం పురస్కారంను నిర్వాహకులు ప్రదానం చేశారు. నరసారావు పేట శాసన సభ్యులు డా.చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కోటేశ్వర రావు,శ్రీశ్రీ కళావేదిక సిఈఓ డా.కత్తి మండ ప్రతాప్ కుమార్ ,జాతీయ అద్యక్షురాలు జి ఈశ్వరీ భూషణం ,జాతీయ ప్రధాన కార్యదర్శి డా .టి .పార్ధ సారథి ,జిల్లా అద్యక్షు రాలు శాంతి భాయ్ చేతుల మీదుగా కృష్ణ మూర్తి ని దుశ్శాలువ జ్ఞాపిక ,ప్రశంసా పత్రం ,గజ మాల ,పగిడితో ఘణంగా సత్కరిస్తూ పురస్కారం బహూకరించారు .ఈ కార్యక్రమంలో శ్రీనాధుని వారసులు, గుర్రం జాషువా వారసులు ,పింగళి వెంకయ్య వారసులు పాల్గొనడం విశేషం. ఈ సందర్భముగా కృష్ణ మూర్తిని పలువురు సాహిత్యాభిమానులు అభినందనలు తెలిపారు .

ఏకాదశ రుద్ర పారాయణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-జలుమూరు: ప్రముఖ పుణ్య క్షేత్రంజలుమూరు మండలం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగం లోని శ్రీ ముఖలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సత్య సాయి సంస్థల ఆధ్వర్యంలో ఏకాదశ రుద్ర పారాయణ కార్యక్రమం ఆదివారంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకకళ్యాణం శాంతి సమాధాన సమాహారం అని చెబుతూ సత్యసాయి సంస్థలు జిల్లాలో మరెన్నో కార్యక్రమాలు జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు జలుమూరు ఏఎంసీ చైర్మన్ తర్ర బలరాం స్థానిక సర్పంచ్ తమన్న గారి సతీష్ పలు ప్రాంతాల సర్పంచులు ఆలయ నిర్వహణ అధికారి వాసుదేవరావు ఆలయ అర్చకులు శ్రీ సత్యసాయి సేవా సంస్థల సంఘ సభ్యులు వందలాది మహిళలు పాల్గొన్నారు.

హిందీ దినోత్సవంను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పలాస: సెప్టెంబర్ 14న జరగబోవు హిందీ దినోత్సవ వేడుకలకు విజయవంతం చేయాలని హిందీ ఫోరం సభ్యులు కోరారు. ఈ మేరకు ఆదివారం కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం హిందీ ఫోరం సభ్యులు సంతోష్, కిరణ్, భానుమూర్తి, జగన్, సూర్యలు వివిధ సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలాస, కాశీబుగ్గ హిందీ ఉపాధ్యా యులు సోమేశ్వర రావు, శ్రీనివాస్ బాబ్జీ, విష్ణు, చిన్నారావు, సీతారాం, విష్ణుమూర్తి,కల్పన, భాగ్యలక్ష్మి , ప్రమీల, సందీప్, శ్రీనివాస్, జోగారావు ,వెంకటరావు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకాశంలో అద్భుతమైన వినాయకుని ఆకృతి

విశాలాంధ్ర-జలుమూరు: ఆదివారం ఆకాశంలో అద్భుతమైన గణేష్ ఆకృతి కనిపించింది తెల్లటి మేఘాలతో గణేష్ ఆకృతిని తిలకించిన ఆ ప్రాంతీయులుఅద్భుతమైన ఘట్టాన్ని తిలకించి పులకించిపోయారు. శ్రీకాకుళం రూరల్ మండలం ఒప్పంగి గ్రామం ఆలయం వద్ద ఈ ఆకృతిని తిలకించి ఆ ప్రాంతీయులు వీడియోలో బంధించి తమ బంధువులకు పంపించారుఆకాశంలో తెల్లటి మేఘాలు చాటున జై గణేష్క కళ్ళు చెవులు తొండముతో కనిపిస్తున్నారు దృశ్యం ఇది.

బంగారంపేటలో వినాయక నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-పోలాకి: మండలంలో వెదుళ్ల వలస గ్రామ పరిధిలో బంగారు పేటలో నవరాత్రి మహో త్సవాలు కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథునికి ఘనంగా తొలి పూజకు చేసేందుకు బంగారపుపేట వాసులు కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో పాల్గొంటారని కమిటీతెలిపారు. సాయం కాలం సమయంలో భజన కార్యక్రమాలలో మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని గణేష్ ని పాటలు వినేందుకు ఆసక్తితో పాల్గొవాటం విశేషం. ఈ ఉత్సవాలుకు సుదూర ప్రాంతాల నుంచి కూడ గణనాథుని తొలి పూజలుకు ముందు రోజునాటికీ హాజరవుతారని కమిటీ సభ్యులు తెలిపారు.

సారవకోట బ్రాహ్మణ వీధిలో వినాయకునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రంలో సారవకోట బ్రాహ్మణ కరణాల వీధిలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద రుద్ర ఏకాదశి పర్వదిన సంద ర్భంగా ఆదివారం గణేష్‌నికి ప్రత్యేక పూజలు జరిగాయి. పురోహితులు జుత్తాడ విఘ్నేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పలువురు మహిళలు పాల్గొని స్వామి వారికి పూజలు చేపట్టారు. అనంతరం స్వామి వారికి హారతులు అందించాక మహిళలు కమిటీ సభ్యులు పురోహితులు యొక్క ఆశీర్వచనాలు అందుకున్నారు.

అడుగడుగునా నిర్లక్ష్యం

విశాలాంధ్ర, ఎల్ ఎన్ పేట : మండలంలో ఈరోజుకీ సర్వేపల్లి విద్యా మిత్ర కిట్ల కొరత ఉండనే ఉంది. అలాగే అసెస్మెంట్ పుస్తకాలు ఈ రోజుకీ పూర్తిగా అందలేదు పరీక్షలు పూర్తయి 16 రోజులు గడుస్తున్నా ఈరోజుకీ మండలంలో అందరికీ అసెస్మెంట్ పుస్తకాలు అన్ని సబ్జెక్టులకు అందలేదు. పాఠశాల స్థాయిలో కిట్లు కొరత ఉన్నప్పటికీ మండలం మొత్తంగా మిగులు కిట్లు ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. అలాగని మిగులు కిట్లు జిల్లా ప్రాజెక్టు కార్యాలయానికి అందించలేదు. అన్నింటా మండల విద్యాశాఖ అధికా రుల నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తోంది. కీలక అంశాల పట్ల ఇంత వెనుకబాటు కనిపిస్తున్నప్పటికీ ఈరోజుకి ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండున్నర నెలలు గడుస్తున్నా ఒక్క మెగా పేరెంటు సమావేశానికి ముందు తప్ప ఒక నెల వారి సమీక్షా సమావేశం జరపలేదు ఇక ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం అయితే ఇక్కడ ఉపాధ్యాయులు పూర్తిగా మర్చిపోయారు.సమావేశాలు ఏర్పాటు చేస్తే ఉపాధ్యాయులు ఎక్కడ నిలదీస్తారో అని లక్ష్మీనర్సు పేట మండలంలో ఎంఈఓలు అసలు సమావేశాలు నిర్వహించడం లేదని మండలంలో ఉపాధ్యాయులంతా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా మండలాన్ని అంతటినీ సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాల్సిన మండల విద్యాశాఖ అధికారి వన్ కేవలం ఒక క్లస్టర్ పరిధికే పరిమితమవ్వడం మండల విద్యాశాఖలో ఏ అంశాలను కూడా పెద్దగా పట్టించుకోకపోవడం మండలంలో ఉపాధ్యాయులందరినీ ఆశ్చర్యపరుస్తుంది. చివరికి పరీక్షా ప్రశ్నాపత్రాలు కూడా పాఠశాల పాయింట్ వద్దకు చేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందారు. మండలంలో ఒక పాఠశాల నుండి పాఠశాలకు సరిపడా ప్రశ్న పత్రాలు పరీక్ష సమయానికి అందలేదు అంటూ జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి ఫోన్ చేసి టెలిఫోనిక్ ఫిర్యాదు చేశారంటే ఇక్కడ సమస్య తీవ్రత ఎలా ఉందో తెలుస్తుంది. మండలంలో గిడుగు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం రోజున మండల విద్యాశాఖ కార్యాల యంలో అసలు తెలుగు భాష దినోత్సవం వేడుకలు జరపలేదు. ఎంతో ప్రతిష్టాత్మకమైన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కూడా లక్ష్మీనర్సుపేట మండలంలో మండల విద్యాశాఖ కార్యాలయం సొంతంగా చేసుకోవడం లేదని సొంత కార్యాలయం లేకపోయి నంత మాత్రాన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోకుండా ఉండాల్సిన అవసరం ఏముందని ఇద్దరూ అధికారులతో పాటు మండల విద్యాశాఖ సిబ్బంది అంతా కలిపి 10 మంది వరకూ ఉంటారని అటువంటి అప్పుడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ఇక్కడ ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. ఎంతసేపూ ఎవరో చేస్తున్న వేడుకలకు హాజరవ్వడానికే ప్రాధాన్యతఇస్తున్నారు తప్ప తమ మాత్రం సొంతంగా ఒక్క కార్యక్రమాన్ని తీసుకోవడానికి ముందుకు రారని ఇటువంటి ముఖ్య కార్యక్రమాలు కూడా జరుపుకోకుండా అసలు లక్షలాది రూపాయలు ఎంఆర్పీ గ్రాంట్ ఏం? చేస్తున్నారని మండలంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అనుకుంటున్నారు. ఇకమీదటైనా తమ అహాలను ఏకపక్ష ధోరణిలను విడనాడి సమస్యల మీద దృష్టి కేంద్రీకరిం చకుంటే ఈ మండలంలో విద్యార్థులు తీవ్ర నష్టపోనున్నారని ఇక్కడ ఉపాధ్యాయులు, పౌర సమాజం, ప్రజాసంఘాలు ఆందోళనలో ఉన్నట్టు మండలంలో అందరూ చర్చించుకుంటున్నారు.

కవిటి అగ్రహారం పాత కాలనీలో కుంకుమ పూజలు

విశాలాంధ్ర-నందిగాం: వినాయక చవితిని పరస్కరిం చుకొని మండలంలో ఉన్న 112 రెవెన్యూ గ్రామాల్లో గణనాథుడు బుధవారం కొలువుదీరగా ఐదో రోజైన ఆదివారం పూజలందుకుంటున్నాడు. నందిగాం, పెం టూరు, కాపుతెంబూరు, పెద్దతామరాపల్లి, హరిదాసు పురం, పెద్దబాణాపురం, బడగాం, కొత్తఅగ్రహారం, దిమ్మిడిజోల, నౌగాం. నర్సిపురం, లభిదాసుపురం, తది తర పెద్దగ్రామాల్లో వీధికోప్రతిమ చొప్పున్న ఒక్కో గ్రామంలో సుమారు 10 మండపాలను ఏర్పరచి గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నారు. ఇదిలా ఉండగా కవిటి అగ్రహారం పాతకాలనీ, స్థానిక దేవాంగుల వీధి గణేశ్ మండలపాల వద్ద కుంకును పూజలు నిర్వహించారు.

క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక శ్రీరాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ గణపతి నవరాత్రుల్లో భా గంగా శనివారం రాత్రి నిర్వహించిన క్విజ్ పోటీల్లో చిన్నారి విధ్యార్థులు తమ ప్రతిభ కనబర్చారు. ఈ సం ధర్భంగా గణపతి నిర్వాహక కమిటీ ప్రతినిధులు, చిన్నారులకు, హర్ష వర్ధన్ కుమార్, టి.జ్యోషిత, గణేష్, రెడ్డి చరణ్, ఎస్.తేజశ్రీ, జతిన్, హితన్ని, హితేష్ తదితరులకు బహుమతులు ప్రధానం చేసి, అభినందనలు తెలియచేశారు. ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆర్.స్వప్న యాంకరింగ్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో శ్రీ గణపతి నిర్వాహక కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.